PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 23-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 142 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# దావోస్‌లో లైఫ్ సైన్సెస్ పాలసీని విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం



దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ పాలసీని విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఈ పాలసీని ఆవిష్కరించారు. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా ఈ పాలసీని విడుదల చేశారు. ఈ రంగంలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళిక రూపొందించింది. ఉత్తమ పరిశోధనాభివృద్ధి, అధునాతన బయోలాజిక్స్‌కు ప్రాధాన్యం ఇవ్వనుంది. థెరపీలతో పాటు పర్యావరణహిత ఉత్పత్తులే ప్రాధాన్యంగా పాలసీని రూపొందించింది.

## టాటా గ్రూప్ ఛైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. స్టేడియాల అభివృద్ధిపై ఆసక్తి

దావోస్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు.

హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది.

# అంతరిక్షం నుంచి చూస్తే..

## ఆ గొడవలు చాలా 'సిల్లీ' : సునీతా విలియమ్స్

- దృక్పథంలో మార్పు: అంతరిక్ష ప్రయాణం తన జీవితం పట్ల ఉన్న ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చివేసిందని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు.
- విభేదాలు 'సిల్లీ': అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు మనుషుల మధ్య ఉండే గొడవలు, విభేదాలు చాలా చిన్నవిగా (సిల్లీగా) అనిపిస్తాయని ఆమె చెప్పారు.
- భూమి అంతా ఒక్కటే: మొదట తన మూలాలున్న భారత్, స్లోవేనియా వంటి ప్రాంతాల కోసం వెతికినా.. చివరికి భూమి అంతా ఒకటేనని, మనమంతా కలిసి మెలిసి ఉండాలని అర్థమైందని వివరించారు.



2లో

## మార్కెట్లపై బేర్ పట్టు..

### 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ రాజకీయ భౌగోళిక అనిశ్చితుల నేపథ్యంలో సూచీలు భారీగా పతనమవుతున్నాయి. ఉదయం 11.05 గంటల సమయంలో సెన్సెక్స్ 886 పాయింట్ల నష్టంతో 81,295 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లు క్షీణించి, 24,981 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్ ఒక దశలో 1000 పాయింట్లు కోల్పోయింది.

మార్కెట్ పతనానికి కారణాలు..

అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షీణిస్తోంది.

పేజి 2లో

## ఏపీ మద్యం కేసు.. ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ



2లో

# ప్రపంచ ఆర్థిక సదస్సు..

## సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి



హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి తో కలిసి ప్రముఖ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం.. సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీంతో ఆయన హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను చిరంజీవి వీక్షించారు.

పేజి 2లో

## అభివృద్ధి అంటే భవనాల నిర్మాణమే కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు: భట్టి విక్రమార్క



ధర్మపురి గ్రామీణం: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పేజి 2లో

## జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న స్పష్టమైన నిర్ణయం: పొన్నం ప్రభాకర్



2లో

- నిర్ణయ గడువు: జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10వ తేదీన ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి తెలిపారు.
- కొత్త నిర్మాణం: పరిపాలన సౌలభ్యం కోసం నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లుగా విభజించారు.
- పాలకవర్గ గడువు: ప్రస్తుత జీహెచ్‌ఎంసీ పాలకవర్గం గడువు ఫిబ్రవరి 10తో ముగియనుంది.

### తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

హైదరాబాద్: తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. రాష్ట్రంలో 47 మందిని బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎస్ఈసీ మార్గదర్శకాల మేరకు కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

### చట్టసభలకు రాని సభ్యులకు 'నోవర్క్-నోపే' అమలు చేయాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి: శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. పేజి 2లో

## తిరుమలలో రథసప్తమి..

### శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు!



2లో

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి



దిల్లీ: దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు.

పేజి 2లో

## టీ20 ప్రపంచ కప్.. అది వింత అనుభవం అవుతుంది: రోహిత్ శర్మ

తొలిసారి టీ20 ప్రపంచ కప్‌నకు దూరం కావడంపై భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను పేజి 2లో



# సంపాదకీయం

## విపక్ష వైరుధ్యాలే బీజేపీ విజయ సోపానాలు

'భారత రాజకీయాల్లో కులం పోషించే సంక్లిష్ట పాత్రను గుర్తించడంలో కమ్యూనిస్టులు విఫలమయ్యారని అంగీకరించాలి. అదే విధంగా ప్రజలపై మతం ప్రభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంలో కూడా మేము విఫలమయ్యాం. కమ్యూనిస్టులు అనుసరించే గతితార్కిక భౌతికవాదం ప్రజల చేతనలో భాగం కాలేదు' అని మరియం అలెగ్జాండర్ బేబీ గత ఏడాది పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ఒక ఇంటర్వ్యూలో అన్నారు. కేరళకు చెందిన బేబీ హయాంలోనే ఇవాళ కమ్యూనిస్టుల ఏకైక కోట అయిన ఆ రాష్ట్రంలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారం కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. ఆ స్థానంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఎల్‌డీఎఫ్ పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ కేరళలో పెరుగుతోన్న బీజేపీ ప్రభావాన్ని అడ్డుకోలేకపోతోంది. మతపరమైన సంప్రదాయాలు, విశ్వాసాల గురించి జనంలో ప్రస్తావించేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని ప్రస్తుత కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా పార్టీ నేతలకు హితవు చెప్పారంటే కేరళలో బీజేపీ ప్రభావాన్ని ఆయన కూడా తక్కువ అంచనా వేయడంలేదనే చెప్పాలి. ఇవాళ దేశ వ్యాప్తంగా బీజేపీ విస్తరించడానికి వామపక్షల వైఫల్యమే కారణమని సీపీఎం నేతల మాటల ద్వారానే అర్థం చేసుకోవచ్చు. భారతీయ జనతా పార్టీ చరిత్రలో ప్రప్రథమంగా బిహార్‌కు చెందిన యువ నేత నితిన్ నబీ జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెలువరించిన ప్రసంగంలో ఒక కొత్త ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. 2014లో ఢిల్లీలో అడుగుపెట్టినప్పటి నుంచీ మోదీ క్రమక్రమంగా పార్టీపై పట్టు బిగుస్తూ పార్టీ యావత్తూ తన కనుసన్నలలో నడుస్తూ, తాను ఎవరిని సూచిస్తే వారిని కిమ్మనకుండా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నుకునేలా చేస్తున్నారు. ఇదేమీ చిన్నవిషయం కాదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం, మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించిన తర్వాత సంభవించిన పరిణామమిది. ముంబైతో సహా 25 ప్రధాన నగరాల్లో బీజేపీ జయకేతనం ఎగురవేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాబోయే ఎన్నికల్లో కేరళలో కూడా బీజేపీని ప్రజలు ఆదరిస్తారన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు.కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా రాజకీయాలు మారిపోతున్నాయి. మహారాష్ట్రలో అయితే మరీ వేగంగా మారుతున్నాయి. థకరే, శరద్ పవార్ పార్టీలను చీల్చడంలో బీజేపీ విజయవంతమయింది. క్రమంగా కాంగ్రెస్ కానీ, ప్రాంతీయ పార్టీలు కానీ బీజేపీని ఎదుర్కోవడంలో విఫలమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ఇటీవల మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో మరింత స్పష్టమైంది. ఈ పార్టీలు విఫలమయినప్పుడు దేశంలో ముస్లిం ఓటర్లు తమకొక ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తారని, ఏఐఎంఐఎం వంటి పార్టీని ఆశ్రయిస్తారని ఈ ఎన్నికలు తేల్చాయి. మహారాష్ట్రంలో థకరే, పవార్ కుటుంబాలు మొదటి నుంచీ బలంగా ఉన్న ప్రాంతాల్లో సైతం తమ పట్టును కోల్పోయాయి. మోదీ జాతీయ స్థాయిలో అడుగుపెట్టకముందు మహారాష్ట్రలో బలహీనంగా ఉన్న బీజేపీ ఇప్పుడు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర శక్తిగా మారింది. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకమై తాత్కాలిక విజయం సాధించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ కూటమి తుడిచిపెట్టుకుపోయింది. గ్రామ పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రబల శక్తిగా ఆవిర్భవించింది. 2014కు ముందు 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయాల్లో తన స్థానమేమిటో తేల్చుకోలేని అగమ్యగోచర స్థితిలో ఉన్నది. గుజరాత్, బిహార్, ఒడిషాలో మాదిరి మహారాష్ట్రలో కూడా బీజేపీ అధికారం సుస్థిరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలో అతి పెద్ద పార్టీగా ఇప్పటికే విస్తరించిన బీజేపీ స్వాతంత్ర్యానంతరం కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రాబల్యాన్నే సాధించిందనడంలో అతిశయోక్తి లేదు. కాంగ్రెస్, వామపక్షలు, ఇతర బీజేపీయేతర పార్టీల సైద్ధాంతిక వైఫల్యానికి ఇది నిదర్శనం.కొత్త జాతీయ అధ్యక్షుడు ఎన్నికైన సమయంలో మహారాష్ట్ర స్థానిక ఎన్నికల తర్వాత కేరళ గురించి మోదీ ప్రస్తావించడం గమనార్హం. జనవరి 23న కేరళలో పర్యటించనున్న మోదీ ఆ రాష్ట్రంలో బీజేపీ ఎంతో కొంత కాలుమోపడంపై ఉత్సాహంతో ఉన్నారనడంలో సందేహం లేదు. 1980లో బీజేపీ ఆవిర్భవించిన తర్వాత దాదాపు రెండున్నర దశాబ్దాల వరకూ కేరళలో ఆ పార్టీకి ఉనికి కూడా లేదు. 2016లో బీజేపీ తొలి అసెంబ్లీ సీటు గెలుచుకుని అనేక నియోజకవర్గాల్లో ఓట్ల శాతాన్ని పెంచుకుంది. అయిదారు కార్పొరేషన్లలో ప్రతిపక్ష స్థానం సాధించింది. 2024లో తొలి లోక్‌సభ సీటును సాధించడమే కాక 19 శాతం ఓట్లను దక్కించుకుంది. అయిదు లోక్‌సభ సీట్లలో బీజేపీకి రెండు లక్షలకు పైగా ఓట్లు లభించాయి. 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో అధిక ఓట్లు సాధించగా, 9 సీట్లలో రెండవ స్థానం సాధించింది.గత ఏడాది కేరళ స్థానిక ఎన్నికల్లో తొలి మునిసిపల్ కార్పొరేషన్‌ను దక్కించుకుంది. రాష్ట్ర రాజధాని అయిన తిరువనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌లో 50 సీట్లు సాధించి 45 సంవత్సరాలుగా వామపక్ష ఫ్రంట్ గుప్పిట్లో ఉన్న అనేక స్థానాలను కైవసం చేసుకుంది. 174 గ్రామపంచాయతీలు, 4 జిల్లా పంచాయతీలు, నాలుగు సిటీ కార్పొరేషన్లు దక్కించుకున్న బీజేపీ కేరళలో దాదాపు 15 శాతం ఓట్లు సాధించగలిగింది. అన్నిటికన్నా ఎక్కువగా తిరువనంతపురంలో 23 శాతం దక్కించుకోగా, అనేక చోట్ల 19 శాతం ఓట్లను సాధించింది. క్రమంగా కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల తర్వాత బీజేపీ మూడో స్థానం కోసం ఉరకలు వేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 33 స్థానాల్లో 30 నుంచి 65వేల ఓట్ల వరకు సాధించిన బీజేపీ ఈ సారి ఓట్ల శాతం పెంచుకుంటుందనడంలో సందేహం లేదు. ఎన్ని సీట్లు గెలుచుకుంటుందో చెప్పలేము కాని దాదాపు 40- నుంచి 60 సీట్లలో బీజేపీ దాదాపు 20 శాతం ఓట్లను సాధించే అవకాశాలు లేకపోలేదు.

ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వయనాడ్ సీటులో విజయం సాధించినప్పటికీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షల చేతుల్లో తాము రెండవసారి ఎందుకు ఓడిపోయిందీ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నేతలకు అర్థం కావడం లేదు. అయితే పదేళ్ల వామపక్ష ఫ్రంట్ సర్కార్ పట్ల వ్యతిరేకత మాత్రం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 20 లోక్‌సభ సీట్లు సాధించడం, గత ఏడాది స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకోవడం కేరళలో కాంగ్రెస్ పునరుత్థానాన్ని సూచిస్తోంది. సాధారణంగా అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా స్థానిక ఎన్నికల్లో తన సత్తా చూపిస్తుంది. కాని కేరళలో అలా జరగలేదంటే ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉన్నదన్నమాటే. అత్యధిక నిరుద్యోగం,

# తిరుమలలో రథసప్తమి..

## శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు!

మొదటి పేజీ తరువాయి

తిరుమల: ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహించాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం తితిదే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు..

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం
ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం
మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం
మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం
సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం
సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం

రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తన్నట్లు పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది.

## చట్టసభలకు రాని సభ్యులకు 'నోవర్క్-నోపే' అమలు చేయాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసనసభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు.

"కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా?ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్-నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలి" అని అయ్యన్నపాత్రుడు సూచించారు.

# మార్కెట్లపై బేర్ పట్టు..

## 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

మొదటి పేజీ తరువాయి

నేటి సెషన్‌లో తొలిసారి ఏకంగా 91.28కి పడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న అనిశ్చితులు, డాలర్లకు గిరాకీ పెరగడం వంటి కారణాలు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఇక, దక్షిణకొరియా, జపాన్, హాంకాంగ్ వంటి ఆసియా మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.

పసిడి పరుగులు.. ఒక్కరోజే రూ.9వేలకు పైగా పెరిగి..

విదేశీ సంస్థాగత మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ నుంచి భారీగా నిధులు వెనక్కి మళ్లించడం సూచీల పతనానికి ఓ కారణం. నిన్న ఒక్కరోజే రూ.2,938.33 కోట్లు ఉపసంహరించుకున్నారు. జనవరిలో వరుసగా 11వ సెషన్‌లోనూ ఈ అమ్మకాలు కొనసాగడం గమనార్హం. మార్కెట్ అస్థిరతను కొలిచే వీఐఎక్స్ నాలుగుశాతం పెరిగి 13.22కి చేరింది.

ట్రంప్ టారిఫ్ ప్రకటనలతో మదుపర్లు అప్రమత్తతో వ్యవహరిస్తున్నారు. గ్రీన్‌లాండ్ స్వాధీనానికి సహకరించని ఐరోపా యూనియన్ దేశాలపై సుంకాల ప్రకటనలు అంతర్జాతీయ వాణిజ్యంలో అంతరాయాలను కలిగిస్తున్నాయి. బ్యాంకింగ్ షేర్లు కుదేలవడం మిగతా రంగాల పైన కూడా ప్రభావం చూపుతోంది.

## జీహెచ్ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న స్పష్టమైన నిర్ణయం: పొన్నం ప్రభాకర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బల్దియా విభజనలో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 10తో జీహెచ్ఎంసీ పాలకవర్గం గడువు ముగియనున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్, డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ కమిషనర్లతో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్ మహానగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లుగా విభజించిన సందర్భంగా ఆయా జోనల్ కమిషనర్లు, సర్కిల్ అధికారులను పరిచయం చేసుకున్న మంత్రి.. ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత ఇకపై పూర్తిగా అధికారులదేనన్నారు. పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు ఇలా ప్రతి అంశంలోనూ ప్రశ్నించేవాళ్లు ఎక్కువ అవుతారని, వారికి బదులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జోనల్ స్థాయిలో అధికారులతో పనిచేయించే బాధ్యత కమిషనర్‌దేనని అన్నారు.ద

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

"బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టింది. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారు?సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలి. సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది" అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి అంటే భవనాల నిర్మాణమే కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు."జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు

# అంతరిక్షం నుంచి చూస్తే..

మొదటి పేజీ తరువాయి

అంతరిక్షయానం తనలో ఎంతో మార్పు తీసుకువచ్చిందని భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. అంతరిక్షం నుంచి భూమిని ఓ గ్రహంగా చూసినప్పుడు.. జీవితం పట్ల తన దృక్పథన్ని మార్చివేసిందన్నారు. పలు అంశాలపై మనుషుల మధ్య విభేదాలు, గొడవలు పడటం చాలా సిల్లీగా అనిపిస్తుందన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 'ఐస్ ఆన్ స్టార్స్, ఫీట్ ఆన్ ది గ్రౌండ్' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా అంతరిక్షయానంలో (ాజూఖిషెవ ˉతీుజవశ్రీ) తన అనుభవాలను పంచుకున్నారు."మనం అంతరిక్షనికి వెళ్లినప్పుడు ప్రతిఒక్కరు తమ ఇల్లు ఎక్కడుందని వెతకాలనే అనుకుంటారు. నా తండ్రి భారత్‌కు చెందిన వారు.. తల్లి స్లోవేనియా వ్యక్తి. అందుకే మొదట ఈ ప్రదేశాల గురించే చూశా. తొలుత నిర్దిష్ట ప్రదేశం (ఇల్లు) కోసం వెతికినా.. చివరకు భూమి అంతా ఒకటేనని తెలుసుకుంటాం. సముద్రాలు, మారుతున్న కాలాలు, ధృవాలు.. ఇలా అంతరిక్షం నుంచి అద్భుతమైన ఈ గ్రహాన్ని చూసినప్పుడు జీవితం పట్ల ఆలోచనా ధోరణి మారుతుంది.

వ్యక్తుల మధ్య విభేదాలపై మన అభిప్రాయాన్ని మారుస్తుంది. మనమంతా ఒక్కటే కదా.. కలిసి మెలసి పనిచేయాలనే భావనను కలిగిస్తుంది. అంతేకాదు.. ఓ ఇల్లాలిగా కుటుంబంలో వాదనల గురించి అర్థం చేసుకుంటా. కానీ, వాస్తవం ఏంటంటే.. అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు ఇవి సిల్లీగా అనిపిస్తాయి" అని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. ఎప్పుడైనా దేనిగురించైనా భయపడ్డారా? అనే ప్రశ్నకు బదులిస్తూ.. చాలా విషయాలకు భయపడతానని, తాను నివాసముండే చోట ఎలుగుబంట్లు ఉన్నాయని నవ్వుతూ సమాధానమిచ్చారు.

నాసా లో దాదాపు మూడు దశాబ్దాలు పనిచేసిన సునీతా విలియమ్స్.. గతేడాది డిసెంబర్ 27న పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో మూడుసార్లు అంతరిక్షయానం చేసిన ఆమె.. 608 రోజులు ఐఎస్ఎస్‌లో ఉండి సుదీర్ఘ కాలం అంతరిక్షయానం చేసిన వ్యోమగాముల జాబితాలో చేరారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్నారు.

## ఏపీ గురించి అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం చర్చించుకుంటోంది: చంద్రబాబు

"మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించగలిగాం.

వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేస్తున్నాం. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి.

30 ఏళ్ల కిందటే దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. అవే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఆ స్థాయిలోనే పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత్‌కు లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత్ అదనపు బలం" అని చంద్రబాబు అన్నారు.

## ఏపీ మద్యం కేసు.. ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.

## టీ20 ప్రపంచ కప్.. అది వింత అనుభవం అవుతుంది: రోహిత్ శర్మ

మొదటి పేజీ తరువాయి

తొలిసారి టీ20 ప్రపంచ కప్‌నకు దూరం కావడంపై భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను ఇంట్లో కూర్చొని చూడటం తనకు వింత అనుభవం అవుతుందన్నాడు. ప్రస్తుతం రోహిత్ టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికి వన్డేలు మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 7 నుంచి 2026 టీ20 ప్రపంచ కప్ మొదలుకానుండటంతో హిట్‌మ్యాన్ గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు.

"టీ20 ప్రపంచ కప్ గురించి మేం ఇంట్లో మాట్లాడుకుంటున్నాం. ఇంట్లో కూర్చొని మ్యాచ్‌లు చూడటం వింత అనుభవం. ఈ టోర్నీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు నేను ప్రతి ప్రపంచ కప్‌లో భాగమయ్యాను. కాబట్టి.. ఇది భిన్నంగా అనిపిస్తుంది. వరల్డ్ కప్‌ను మిస్ అయినప్పుడు మనం అందులో ఆడట్లేదు కదా అని గుర్తొస్తుంది" అని రోహిత్ (=శీష్ట్రఱ్ ాప్తుతీఙ్ఖు) పేర్కొన్నాడు. తన కెప్టెన్సీ ప్రయాణం గురించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిని సంతోష పెట్టలేమని.. ప్రపంచ కప్‌లకు ముందు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోక తప్పదన్నాడు. 2007 మొట్టమొదటి ఎడిషన్ నుంచి 2024 వరకు జరిగిన తొమ్మిది ప్రపంచ కప్‌ల్లో హిట్‌మ్యాన్ ఆడాడు. బంగ్లాదేశ్ ఆటగాడు షకీబ్ అల్ హసన్, రోహిత్ మాత్రమే అన్ని ఎడిషన్లలో ఆడటం విశేషం. గత ఎడిషన్‌లో రోహిత్ సారథ్యంలో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

# ప్రపంచ ఆర్థిక సదస్సు..

## సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి

మొదటి పేజీ తరువాయి



అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా వీక్షంచానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సీఎం అభినందనలు తెలిపారు.చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర నిమిత్తం స్విట్జర్లాండ్ వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో సీఎం రేవంత్‌రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు.

# గాంధీ పేరు తొలగిస్తే మరో ఉద్యమం

– కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక జనవరి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుతో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసింది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే మరో ఉద్యమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ అన్నారు .కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరు తొలగించడానికి నిరసనగా ఏఐసీసీ, పీసీసీ పిలుపులో భాగంగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి మరియు సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంక్షరెడ్డి ఆదేశాలమేరకు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలం లోని గౌరాయపల్లి, అయినాపూర్, రసులాబాద్ మరియు రామ్ సాగర్ గ్రామాలలో ఉపాధి హామీ పనిచేసే వాళ్ళ



దగ్గరికి వెళ్లి ఈ పథకం రద్దు చేస్తే వచ్చే నష్టాలను వారికి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం శాంతియుతంగా ఉద్యమం చేసి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ ని ప్రపంచదేశాలు పూజిస్తుంటే మనదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు ఉనికి లేకుండా చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు రచించిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడానికి పూనుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మహాత్మా గాంధీ స్వరాజ్యం ఇచ్చిన స్ఫూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలు మహాత్మా గాంధీ పేరు మార్పు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనను చేపడతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్, ఐనాపూర్ గ్రామ సర్పంచ్ ఎరుపుల కళ్యాణి కృష్ణ, ఐనాపూర్ గ్రామ అధ్యక్షుడు మల్లం బాలయ్య,చెరుకు రమణారెడ్డి, వార్డు మెంబర్స్ దండు శ్రీనివాస్, దండు రవీందర్, కొమ్ము రాములు, రసూలాబాద్ గ్రామ అధ్యక్షుడు జనగాం శ్రీకాంత్, చేర్యాల డివిజన్ ఆత్మ కమిటి డైరెక్టర్ చింతల పరిశరాములు, మోహన్ రెడ్డి, పాక్స్ మాజీ డైరెక్టర్ బత్తిని నర్సింలు, దండు నర్సింలు, దీకొండ నర్సింలు, ఎరుపుల సాయిబాబు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేష్మ బేగం, గౌరాయపల్లి మాట్ల మురళి, వెంకటనరస్మిహారెడ్డి, బి కిషన్ బి.సంపత్, డీ.బాబులు యం .యాదగిరి యం.మురళి డీ.బాబులు, యం.బాబు సాయికృష్ణ, స్వామి, రేణుక మల్లేశం, ఆంజనేయులు,కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్త్ ఎడ్యుకేటర్స్ సేవలను అభినందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ .

– వైద్య సేవలను , అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకవేళ్ళాలి.

– హెల్త్ ఎడ్యుకేటర్స్ , మీడియా ఆఫీసర్స్ డైరీ , క్యాలండర్ ల ఆవిష్కరణలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపు .



మేకార్తి దినపత్రిక జనవరి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో తెలంగాణ హెల్త్ ఎడ్యూకేషన్ అండ్ మిడియా ఆఫిసర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో రూపోందించిన నూతన సంవత్సర డైరి , క్యాలండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యూకేటర్స్ అందిస్తున్న సేవలను మంత్రి అభినందించారు. వైద్య. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల అద్వర్యం లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైద్య సేవలను , అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకవేళ్ళాలని మంత్రి ఈ సందర్భంగా ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఉద్యోగులు శాఖ పరమైన పలు అంశాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకోచ్చారు. సమస్యల పరిష్కారానికి వినతి పత్రం సమర్పించారు. హెల్త్ ఎడ్యూకేటర్స్ సమస్యల పై సానుకూలంగా స్పందించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు కొప్పు ప్రసాద్ జక్కుల రాములు , వెంకటేశ్వర్లు, కే శ్రీనివాసులు, ఎం.శ్రీనివాస్, రేష్మ, కటుకం శంకర్ , జె.శ్రీనివాసులు శ్రీనివాసరావు , పుష్ప, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్



మేకార్తి దినపత్రిక జనవరి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన బిఆరస్ పార్టీ నాయకులు ముధం కమలాకర్ కళా, పెద్ద కుమారుడు విద్యార్థి ముదం నవదీప్.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ బిఆర?స్ పార్టీ నాయకులతో కలిసి మున్నూరుకపు సంఘం ఆవరణలో మొక్క నాటిన ముందం కమలాకర్ కళా, పెద్ద కుమారుడు ముధం నవదీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ ప్రేమికులు జోగినిపల్లి సంతోష్ కుమార్ భావితరాల భవిష్యత్తు కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మా కుమారిని జన్మదినం సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరీక్షించాలని కోరుతున్నాను .ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు వర్డ్ సభ్యులు బుర్ర రాజు, రమ,పొన్నం తిరుపతి,మాజీ ఎంపీటీసీ కట్ట లింగయ్య, చేపూరి మహిపాల్, మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో మహిళలకు 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు' పంపిణీ!



మేకార్తి దినపత్రిక జనవరి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో త్వరలో కీలక మార్పులు రానున్నాయి.మహిళలకు'మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు'పంపిణీకి ఆర్టీసీ రంగం సిద్ధం చేసింది.ప్రస్తుతం ఆధార్ లేదా ఓటర్ ఐడీ కార్డులు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ కోసం జీరో టికెట్ పొందుతున్న విషయం తెలిసిందే.చిప్‌తో కూడిన ఈ కార్డులో 16 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయిస్తారు.కార్డు ముందు భాగంలో మహిళ ఫోటోతో పాటు పేరు,గ్రామం, మండలం,జిల్లా వివరాలు ముద్రించి ఉంటాయి.

## పెద్దమ్మ స్టేజ్ వద్ద రోడ్డు ప్రమాదం మహిళకు గాయాలు

మేకార్తి దినపత్రిక జనవరి 22 మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో దోమకొండ గ్రామానికి చెందిన భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై వెళ్తుండగా మహిళ ద్విచక్ర వాహనంపై నుంచి అదుపుతప్పి కింద పడిపోవడంతో అటుగా వెళుతున్న వారు 108 ఫోన్ ద్వారా సమాచారం అందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి



## జాతర సమాచారం ఇక ఫోన్లోనే.

మేకార్తి దినపత్రిక జనవరి 22 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి



మేడారం వెళ్తున్నారా హాయ్ వాట్సాప్ చేస్తే జాతర సమాచారం వస్తుంది. తెలంగాణ రాష్ట్రం మేడారం సమ్మక సారక్క జాతర కు సంబంధించి వివరాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది భక్తులు 76 58 912 300 నంబర్ కు హాయ్ అని మెసేజ్ చేస్తే లాంగ్వేజ్ ఆప్షన్ వస్తుంది వచ్చిన భాషను ఎంచుకొని జాతర సమాచారాన్ని ట్రాఫిక్ అండ్ రవాణా సమాచారం ఇస్తుంది వాతావరణ సమాచారం అత్యవసర సహాయం వంటి వివరాలు పొందవచ్చును ఈనెల జనవరి 28 నుంచి 31 వరకు మహా జాతర జరుగును

## యువకుడి పై కత్తితో దాడి..

మేకార్తి దినపత్రిక జనవరి 22 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామంలో మహమ్మద్ అమన్ ఖాన్ అనునాతడు అతను ప్రేమించిన అమ్మాయిని వేరే అతనితో పెళ్లి నిశ్చయం చేస్తున్నారని తెలుసుకుని తల్లిదండ్రులతో యుక్తంగా అమ్మాయి ఇంటికి వెళ్లి గొడవ చేయగా అక్కడికి వచ్చిన దుంపల వినీత్ తో అమన్ ఖాన్ గొడవ పెట్టుకొని నీవు ఈ అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకుంటావని తనతో తెచ్చుకున్న కత్తితో వినీత్ పై దాడి చేయగా వినీత్ మెడ ,చేతులపై రక్త గాయాలు అయినవి అని ఫిర్యాదు రాగా ఎండి అమన్ ఖాన్ మరియు అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు.

– మున్సిపల్ ఎన్నికల ముందు కొనసాగుతున్న బదిలీల పర్వం

మేకార్తి దినపత్రిక జనవరి 22. సిద్దిపేట జిల్లా పాపని స్వామి ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు.మునిపల్ ఎన్నికల ముందు కొనసాగుతున్న పర్వము .దాదాపు 47 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో భారీగా గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్ల బదిలీలు రామగుండం గ్రేడ్ 3మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు రాయికల్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా కీర్తి నాగరాజు హాలియా గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి అమరచింత గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా నురుల్ నజీబ్ వేములవాడ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా సంపత్ కుమార్ ములుగు గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా రమేష్ తిరుమలగిరి గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా రామ చంద్ర రావు ఆదిలాబాద్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా జీ రాజు ఎదులపురం గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా మునవార్ బెల్లంపల్లి గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా సంపత్ భూత్పూర్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా చంద్ర శేఖర్ రావు నడికొండ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా మురళి అచ్చంపేట గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా సీహెచ్ వేణు కల్లూరు గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా రామదుర్గ రెడ్డి హుజూర్ నగర్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా బీ శ్రీనివాస్ చొప్పదండి గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా టీ మనోహర్ హుజురాబాద్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా ముసబ్ అహ్మద్ మంచిర్యాల గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా జి అన్వేష్ ఆలేరు గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి మొయినాబాద్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్?గా జకీర్ అహ్మద్.

## డిగ్రీ కళాశాలలో ఆన్లైన్లో పెట్టుబడులపై అవగాహన కార్యక్రమం

మేకార్తి దినపత్రిక జనవరి 22 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తేది 22-01-2026 గురువారం రోజున బాంబే స్టాక్ చేంజ్ ఎస్ వి వెల్త్ పార్ట్నర్స్ వారి సౌజన్యంతో, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి గారి అధ్యక్షతన ఆన్లైన్లో ముఖ్య వక్తలుగా అనిత మేడం గారు షేర్ మార్కెట్లో పెట్టుబడులను ఏ విధంగా పెట్టాలి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు డీమార్ట్ అకౌంట్ గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిద్ధిపేట జిల్లా విద్యాధికారి గారిచే బిబిస్మాట్ క్యాలెండర్ ఆవిష్కరణ



మేకార్ధి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో

ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా డిఈఓ కార్యాలయంలో (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) బిబిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గ మల్లారెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా డిఈఓ శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడుతూ.. మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతంలో మన సిద్దిపేట జిల్లా ముందు వరుసలో ఉండాలని, రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తేవడానికి పనిచేయాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని తెలిపారు. విద్యాసంస్థలు విలువలతో కూడినవిగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ బిస్మాట్ ప్రతినిధులు మహమ్మద్ సికిందర్, ఎజాస్ అలీ, అజీముద్దీన్ ,శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ..

జనగామ, చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరిస్థితి,పొత్తులపై చర్చ



మేకార్తి దినపత్రిక జనవరి 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని జనగాం, చేర్యాల మున్సిపాలిటి లలో కాంగ్రెస్ పార్టీ స్థితి గతులు మరియు పొత్తులపై వారి దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రెండు మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా అందరు సమన్వయశీ తో కృషి చేయాలని సూచించడం జరిగింది.

# జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం.

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ - 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని ఎన్-కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచడం జరిగింది. పట్టణంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యం, బస్ డ్రైవర్లు, పట్టణ యువత, లారీ, ఆటో డ్రైవర్లు సుమారుగా 3500 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు విద్యార్థులు ట్రాఫిక్ అవగాహనపై ఆటలు, పాటల ద్వారా ఘన స్వాగతం పలికారు. రోడ్డు భద్రతపై సిద్ధార్థ్ విద్యార్థి ఇచ్చిన స్పీచ్ కు ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ -- 2026" అని అన్నారు. విద్యార్థులే భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాన్ని నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా పునిసరిగా



హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనాన్ని నడిపేటప్పుడు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారితీసే అవకాశం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ఓవర్ స్పీడ్ క్షణిక ఆనందం ఇవ్వవచ్చుగానీ, ప్రాణాపాయానికి దారి తీయవచ్చని పేర్కొన్నారు. "అరైవ్ అలైవ్ -- 2026" సబ్ డివిజన్ పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ తలకే కాకుండా మొత్తం కుటుంబానికి రక్షణ ఇస్తుందని గుర్తు చేశారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహనలో భాగంగా మహిళా కానిస్టేబుల్ వనజ ట్రాఫిక్ నియమాలను ప్రతిబింబించేలా అందమైన రంగురంగుల ముగ్గును రూపొందించి, ట్రాఫిక్ నియమాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిదని వనజను జిల్లా ఎస్పీ అభినందించి సత్కరించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, సి.డి.పి.ఓ సుశీల, డిఎస్పీ సైదా నాయక్, ఎం.ఆర్.ఓ. ధశరత్, ఆర్డీఓ దేవజీ నాయక్, మోటార్ వెహికల్ వెంకటయ్య, ఐ.సి.డి.ఎస్ , డి.డి.పి.ఓ, మహిళా సంఘాలు, ప్రాజెక్ట్ మేనేజర్స్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్లు, యువత, సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది స్కూల్, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కుస్తీకి ప్రోత్సాహం- యువతకు దిశానిర్దేశం.

**- శివ మార్కండేయ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ -2026 లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ .**

మేకార్తి దినపత్రిక



హైదరాబాద్ కార్వాన్ లో తలపెట్టిన శ్రీ శివ మార్కండేయ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్?షిప్--2026 కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.

ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ మన సంప్రదాయ క్రీడ అయిన కుస్తీ యువత శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. గ్రామీణ స్థాయిలోని ప్రతిభావంతమైన క్రీడాకారులకు ఇటువంటి వేదికలు ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో కుస్తీకి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

# నమస్తే ఇందూర్ దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.

**- ప్రజలకు వారధిగా నిలవాలి**

**- కోహిర్ తహసీల్దార్ సుప్రియ.**

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ తహసీల్దార్ కార్యాలయంలో నమస్తే ఇందూర్ దినపత్రిక 2026 సంవత్సరము క్యాలెండర్ను కోహిర్ తహసీల్దార్ సుప్రియ వారిచే ఘనంగా ఆవిష్కరించాడం జరిగింది. ఈ



సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వినూత్న ఆలోచనలు, ఆధునిక దృష్టితో రూపొందించిన ప్రచురణలే ప్రజలకు చేరువవుతాయని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు సైతం ఉపయోగపడే విధంగా వార్తలు, సమాచారాన్ని అందించినప్పుడే దినపత్రికలకు అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. అలాంటి వినూత్న ఆవిష్కరణల ద్వారా దినపత్రిక లక్ష్యం సార్ధకమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా 'నమస్తే ఇందూర్ దినపత్రిక' ప్రజా సమస్యలపై మరింత లోతైన వార్తా కథనాలు ప్రచురిస్తూ, ప్రభుత్వానికి --ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. సామాజిక బాధ్యతను గుర్తించి నిజాయితీగల జర్నలిజంతో ముందుకు సాగితే సమాజానికి మేలు చేకూరుతుందని తెలిపారు. నమస్తే ఇందూర్ దినపత్రిక భవిష్యత్తులో కూడా నాణ్యమైన వార్తలతో పాఠకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నమస్తే ఇందూర్ జహీరాబాద్ ఇన్చార్జి అనిల్ కుమార్,రిపోర్టర్ అశోక్ కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల అడవుల్లో గుండెపోటుతో వాచర్ మృతి

**- దుర్వాసుల బేస్ క్యాంపు లో విధులు**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ టైగర్ రిజర్వ్ ఆటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా వన్యప్రాణుల లెక్కింపు కొనసాగుతోంది. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు (37) అనే వ్యక్తి



దోమలపెంట రేంజ్ పరిధిలో దుర్వాసుల బేస్ క్యాంపు వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. పులుల లెక్కింపు ప్రక్రియ లో భాగంగా బుధవారం ఉదయం 5 గంటలకు విధులు నిర్వహిస్తు తిరిగి వస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు అని తెలిపారు. వెంటనే అటవీ శాఖ వాహనంలో శ్రీనివాసులును అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు గుండెపోటు రావడంతోనే అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. ఉన్నట్టుండి కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న డిఎ రేవంత్ చంద్ర వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం..

**- నీలం మధు ముదిరాజ్..**

**- లక్డారం అయ్యప్ప స్వామి స్లాబ్ నిర్మాణ పనులు పరిశీలన...**

మేకార్తి దినపత్రిక

పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని నూతన దేవాలయాల నిర్మాణానికి పురాతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.



మంగళవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ స్లాబ్ పనులను ఆయన పరిశీలించారు. అంతకుముందు కొబ్బరికాయ కొట్టి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం లక్డారంలో చేపట్టడం సంతోషకరమన్నారు. ఇప్పటికే తనవంతుగా సహాయంగా ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి చొరవ తీసుకున్న ఆలయ కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు

**- కఠిన చర్యలు తప్పవని ఎసచవతీతీచ హెచ్చరిక**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని సిద్దాపూర్ ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు. అచ్చంపేట మండలం ఐనోల్ లో పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత



పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బాలస్వామి మరియు సర్పంచ్ సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

**- కఠిన చర్యలు తప్పవని ఎసచవతీతీచ హెచ్చరిక**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలో దుందుభి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఈ రోజు అచ్చంపేట సద్దాం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు రెండు ఇసుక ట్రాక్టర్ లను సీజ్ చేసి ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వచ్చే నెలలో ఆల్ ఇండియా లెవల్ క్రికెట్ టోర్నమెంట్

**- దాత: అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.జలందర్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియంలో వచ్చే నెల 7 నుంచి 14 తేదీ వరకు జఎఖ అచ్చంపేట కప్ పేరుతో ఆల్ ఇండియా లెవల్ క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నమెంట్ లో గెలిచిన విన్నర్ కి 6,00,000/- మరియు రన్నర్ కి 3,00,000/- అదేవిధంగా సెమి ఫైనల్ వచ్చి ఒడిపోయినా రెండు జట్లకు 50,000/- ఇవ్వనున్నట్లు ఎంట్రీ ఫీజు 25,000/- అని చెప్పారు. జరగబోయే క్రికెట్ టోర్నమెంట్ కి దాతలు అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండపల్లి జలందర్ రెడ్డి (మాచారం) ముందుకు రావడం జరిగింది అని అచ్చంపేట క్రికెట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 30.01.2026 అని, డ్రా 31.01.2026 తీస్తారు అని క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ తెలిపారు.

# మద్దిమడుగు దర్శనానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే

**- ప్రత్యేక పూజలు చేసిన గువ్వల బాలరాజు-అమల దంపతులు**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునీ,ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న బీజేపీ నాయకులు, అచ్చంపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు - అమల దంపతులు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవి,మహేందర్, మంగ్య నాయక్,శంకర్ మాదిగ,రామోజీ,గోలి శ్రీను,నరేష్,శ్రీను,ఉదయ్,పరమేష్,అంజన్,శివ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో కళాశాలకు రంగులు

**- రూ.20,000 విరాళం ఇచ్చిన రిటైర్డ్ టీచర్ రామకృష్ణ**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ కళాశాల గోడలకు దాతల సహకారంతో రంగులు వేయిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుహాసిని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి శిధిలావస్థలో ఉన్న గోడల బాగు కోసం రిటైర్డ్ టీచర్ రామకృష్ణ రూ. 20,000/- విరాళం అందజేశారు అని చెప్పారు. బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధికి గ్రామస్తులు మరియు దాతలు సహకరించాలని

మేకార్తి దినపత్రిక
23-01-2026

# మేడారం జాతరలో అపశ్రుతి:

కొబ్బరికాయల విసిరుడు ఐదుగురికి గాయం



మేకార్తి దినపత్రిక
మేడారం జాతరలో భక్తుల అత్యుత్సాహం కారణంగా అపశ్రుతి చోటుచేసుకుంది. సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లించుకునే క్రమంలో కొందరు భక్తులు దూరం నుండి కొబ్బరికాయలు విసరగా, అవి తగిలి ఐదుగురు గాయపడ్డారు. వెంటనే రెస్క్యూ బృందాలు స్పందించి బాధితులకు ప్రాథమిక చికిత్స అందించారు. ఘటన తరువాత అధికారులు భద్రతా చర్యలను మరింత కఠినతరం చేశారు. భక్తులు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. గద్దెలపైకి లేదా క్యూ లైన్లలో బెల్లం, కొబ్బరికాయలను విసరడం పూర్తి నిషేధం. క్యూ లైన్లలో తోపులాటలు చేయకూడదు, వయోవృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కొబ్బరికాయలను గద్దెపైకి వేయకుండా, అధికారులు కేటాయించిన నిర్దేశిత ప్రదేశాల్లో ఉంచడం తప్పనిసరి. రద్దీలో, అగ్గిపెట్టెలు, గ్యాస్ సిలిండర్లు వంటి ప్రమాదకర వస్తువులను తీసుకురావద్దు. పోలీసులు మైకుల ద్వారా ఇచ్చే సూచనలను గమనించి, వారికి సహకరించడం భక్తుల బాధ్యత. పిల్లల భద్రత కోసం, వారి జేబుల్లో పేరు, తల్లిదండ్రుల ఫోన్ నంబర్ ఉన్న చీటీలను ఉంచడం అవసరం.అధికారుల హెచ్చరిక: "భక్తి ముఖ్యం, కానీ భద్రత అంతకంటే ముఖ్యం. నిబంధనలు పాటించకపోవడంవల్ల ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే, కఠిన చర్యలు తీసుకుంటాం."

# గీసుగొండలో కల్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



మేకార్తి దినపత్రిక
గీసుగొండ మండలం కొనయమాకుల రైతువేదికలో, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 46 మంది లబ్ధిదారులకు 46.05 లక్షల రూపాయల కల్యాణ లక్ష్మి చెక్కులు, 35 మంది లబ్ధిదారులకు 16.20 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకారం, "పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి కుటుంబ ఆర్థికంగా ఎదగడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు. గత ప్రభుత్వాన్ని ధనిక రాష్ట్రాన్ని లి అప్పుల కుప్పగా మార్చినట్లు లి విమర్శించారు. అంతేకాక, పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇండిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, చిన్న వడ్డీ రుణాలు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు పౌరులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి.నరేష్

## మందమర్రి ఎస్సైగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు



మేకార్తి దినపత్రిక
మందమర్రిసాధారణ బదిలీల్లో భాగంగా మందమర్రి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై జి.నరేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని ,ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజా యి విక్రయాలను అరికడతానని, దానితోపాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. అదేవిధంగా డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీస్ సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్సై జి నరేష్ తెలిపారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

- కాశీబుగ్గలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ



మేకార్తి దినపత్రిక
పద్మశాలి కులబాంధవుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు బుధవారం కాశీబుగ్గలో ఘనంగా నిర్వహించారు.
కాశీబుగ్గ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుళ్లపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి గోరంటల మనోహర్, కోశాధికారి పోతన లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి మాటేటి విద్యాసాగర్, సహాయ కోశాధికారి బండారి రాజేశ్వరరావు, గౌరవ సలహాదారులు అలువాల సదాశివుడు, బేతి అశోక్ బాబు, బండారి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు గుళ్లపల్లి శివ, కుసుమ నగేష్, దాసి శివకృష్ణ, రామ యాదగిరి, చిలగాని రమేష్, వెంగళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో నమస్కరించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో శాంతియుతంగా ముగిసింది.

# వెలిచాల సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన తిప్పారపు శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో బుధవారం సామాజిక కార్యకర్త 12 వ డివిజన్ కు చెందిన నాయకుడు తిప్పారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పారపు శ్రీనివాస్ గతంలో బీఆరఎస్ బిజెపి పార్టీలో పని చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు రాజేందర్ రావు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాజేందర్ రావు మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలతో సామాజిక సేవ చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న తిప్పారపు శ్రీనివాసు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయ మని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని చెప్పారు. ప్రజలంతా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేందర్రావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో చేరానని తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి మహేష్, రుద్రాక్ష కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ఢిల్లీలో ఉన్న బిజెపి గల్లీలో పనిచేయదు..
- పదేళ్ల కాలంలో బీఆరఎస్ గుండు సున్నా పెట్టింది కరీంనగర్లో..
- రాహుల్ గాంధీ ఆలోచనలు కనుగుణంగా కాంగ్రెస్ ముందుకు..
- జిస్కు జిత్న ఉసుకు ఉత్న ఎవరు ఎంతో వారికి అంతా సీట్ల కేటాయింపు..
- కాంగ్రెస్ పార్టీని ఆదరించండి ఆశీర్వదించండి..
- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- మార్కండేయ జయంతిలో పాల్గొన్న వెలిచాల..



మేకార్తి దినపత్రిక
గల్లి గల్లి లో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఢిల్లీలో ఉన్న బిజెపి గల్లీలో పనిచేయదని వారికి ఓటు వేసినా వృధాయేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని గల్లి గల్లిలో ఏ అభివృద్ధి పని చేయాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు.కరీంనగర్ లోని 13 డివిజన్ సప్తగిరి కాలనీ లో మార్కండేయ నగర్లో మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయంలో రాజేందర్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు ప్రతినిధులు మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో రాజేందర్రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పటు చేసిన కార్యక్రమంలో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ గల్లి గల్లి లో సమస్యల పరిష్కారం కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని తెలిపారు. పారిశు ద్ధము రోడ్లు మౌలిక వసతుల కల్పనా తాగునీటి సరఫరా,పోలీసు రెవెన్యూ శాఖకు సంబంధించిన పనులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అవుతాయని పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న బిజెపికి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు వేస్తే వృధానేనని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతున్నదని తెలిపారు. జిస్కు జిత్నా ఉసుకు ఉత్న ఎవరేంతో వారికి అంత కుల ప్రాతిపదికన మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. 13వ డివిజన్లో పద్మశాలి కులస్తులు ఎక్కువగా ఉన్నందున ఆ సామాజిక వర్గానికే టికెట్ కేటాయిస్తే బాగుంటుందనే భావనతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. 13వ డివిజన్లో పద్మశాలి కులస్తులు అత్యధికంగా ఉన్నారని వారి ఆలోచనల మేరకు ఆ సామాజిక వర్గానికి చెందిన నేతకే టికెట్ కల్పించాలని ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మార్కండేయ స్వామి ఆశీస్సులతో వార్డు ప్రజల బాగోగులు కష్టసుఖాలు అర్ధరాత్రి అపరాత్రి ప్రజల వెన్నంటే ఉండే మంచి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ పోటీలో నిలుపుతుందని, ఆయనను ప్రజలు గెలిపించాలని కోరారు. కరీంనగర్లో అభివృద్ధి పనులు కాంగ్రెస్ సారథ్యంలోనే జరుగుతాయని అందుకు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని దీవించాలని పిలుపునిచ్చారు. పదేండ్ల కాలం అధికారంలో ఉన్న ఇక్కడి బీఆరఎస్ నేతలు కరీంనగర్లో గుండు సున్నా పెట్టారని అభివృద్ధిని మరిచి అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు దోపిడీలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇక్కడి డివిజన్ కార్పొరేటర్ ను ప్రజలు చీత్కరిస్తున్నారని అంటే పనితీరు ఎలా ఉందో ప్రజలంతా గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కుల సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ నేతలు పలువురు నాయకులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



మేకార్తి దినపత్రిక
త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం పరకాల పట్టణంలోని 4వ, 16వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలపై తీవ్ర అసంతృప్తితో తమ పదవులకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆరఎస్) పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ,"ప్రజల సమస్యలపై పోరాటం చేయలేని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆరఎస్ పార్టీలో చేరడం అభినందనీయం. బిఆరఎస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. పరకాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, నాయకత్వ లోపాలు, స్థానిక సమస్యలపై నిర్లక్ష్య వైఖరి కారణంగానే పార్టీని వీడుతున్నామని, బిఆరఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన నాయకులు స్పష్టం చేశారు.బిఆరఎస్ పార్టీలో చేరిన వారిలో ఏకు రమేష్, మోరే రాజకుమార్, గోవిందు రాజేందర్, మోరే సారంగపాణి, బొచ్చు దేవరాజు, గోవింద రాజు, పసుల పవన్ కళ్యాణ్, కోగిల శ్రీకాంత్, గోవింద అజయ్, నిశాంత్ దితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆరఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసనలు అర్థరహితం : జిల్లా కో-కన్వీనర్ రంగు భాస్కరాచారి




మేకార్తి దినపత్రిక
మల్యాల మండల బిజెపి ఆధ్వర్యంలో వి బి- జి ఆర్ ఏ ఎం-జి చట్టం 2025 కార్యశాల మల్యాల. కొత్త సురేష్ ఫంక్షన్ హాల్ మల్యాల ఎక్స్ రోడ్ జరిగింది. ఉపాధి హామీ పథకం పేరు మార్చినందున బిజెపి ప్రభుత్వం గాంధీని మరోసారి హత్య చేశారని గాంధీ కుటుంబాన్ని అవమానించేందుకు రాజకీయంగా సోనియాగాంధీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం మోడీకి లేనందున బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం సిగ్గుచేటని వి బి - జి ఆర్ ఏ ఎం -జ చట్టం జిల్లా కో కన్వీనర్ రంగు భాస్కరాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజల డబ్బుకు జవాబుతారితనం మరియు పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదని అన్నారు. ఉపాధి కూలీల పని దినాలను 100 రోజుల నుండి 125 దినాలకు పెంచడమే కాకుండా కూలీల వేతనాన్ని కూడా పెంచిందని అన్నారు. ఉపాధి హామీ కూలీల జీతాలు నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ఈ పథకంలో రాష్ట్రాల వాటా మెటీరియల్ ఖర్చులు 25% పరిపాలన ఖర్చులు 25% పథకం ప్రారంభం నుండే ఉన్నాయని ఇది కొత్త విధానం కాదన్నారు. గతంలో నకిలీ జాబ్ కార్డులు లక్షల సంఖ్యలో ఉన్నాయని పనికి హాజరు కాకుండా హాజరు వేసి పనికి గైర్హాజరైన వారి పేరిట హాజరైనట్లు రికార్డు చేయడం,కూలీల డబ్బుల విషయంలో కమిషన్ తీసుకొని పేదలకు పూర్తి వేతనం అందకుండా చేయడం జరిగాయని వాటికి అడ్డుకట్ట వేయడానికి ఈ పథకంలో సంస్కరణ తీసుకు వచ్చిందని అన్నారు. నూరు శాతం డిజిటలైజేషన్,ఆధార్ సీడింగ్,జియో టాగింగ్, ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ డిబిటి నిధుల వినియోగంపై కఠిన పర్యవేక్షణ,పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి దిగజారుడుతనానికీ నిదర్శనమని ఆరోపించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. రాచర్ల రమేష్. ఈ కార్యక్రమం కో కన్వీనర్ గడ్డం చిన్న మల్లేశం. గుగ్గిళ్ళ గంగరాజు. కోను శ్రీనివాస్. సామ మైపాల్ రెడ్డి. పొన్నగంటి రమేష్. నల్గొండ అంజి. సాయి. పోరెడ్డి రంజిత్. ఆనందం. జనగామ రాములు. కరబుజ చక్రం గౌడ్. బండారి రాజు. జిల్లాల రమేష్. సంఘ శంకర్. డబ్బు గోవర్ధన్ రెడ్డి. పంబాల గంగాధర్. రాజశేఖర్. తదితరులు పాల్గొన్నారు

# మేడారం మహా జాతరకు మరో వారం

మేకార్తి దినపత్రిక
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క-సారలమ్మ మహా జాతర ప్రారంభానికి మరో ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరకు కోటిన్నర మందికి పైగా భక్తులు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. 2026 మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో రూ.251 కోట్లను కేటాయించింది. సమ్మక్క--సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని మరో వందేళ్ల వరకు నిలిచేలా అభివృద్ధి చేయడానికి రూ.100 కోట్లతో పనులు పూర్తి చేశారు. ఈ అభివృద్ధి పనులను ఈ నెల 19న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంత్రుల బృందంతో కలిసి జాతికి అంకితం చేశారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు భక్తులు మూడు దశల్లో తరలివస్తారని అధికారులు చెబుతున్నారు. జాతర ప్రారంభానికి ముందే సుమారు 30 నుంచి 35 శాతం మంది అమ్మవార్లను దర్శించుకుంటుండగా, జాతర సమయంలో 60 నుంచి 65 శాతం మంది, జాతర అనంతరం కొద్ది శాతం భక్తులు దర్శనానికి వస్తారని అంచనా వేస్తున్నారు. భారీ జనసందోహాన్ని దృష్టిలో పెట్టుకొని మేడారం జాతర ప్రదేశాన్ని ఎనిమిది ప్రధాన పరిపాలనా జోన్లుగా విభజించారు. మొత్తం 42 సెక్టార్లు ఏర్పాటు చేసి ప్రతి జోన్?కు జిల్లా స్థాయి అధికారి, ప్రతి సెక్టార్?కు మండల స్థాయి అధికారిని నియమించారు. టెంపుల్--చిలకలగట్టు ప్రాంతాన్ని కీలక జోన్?గా ఏర్పాటు చేసి మాస్టర్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్,



తప్పిపోయిన వారి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్‌స్టాండ్--రెడ్డిగూడెం, స్తూపం, కోటూరు తదితర ప్రాంతాల్లోనూ భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జాతరకు సంబంధించిన సివిల్, నాన్ సివిల్ పనులను 21 ప్రభుత్వ శాఖలు సమన్వయంతో నిర్వహిస్తున్నాయి. ఎన్?ఎస్?ఎస్?తో పాటు ఆదివాసీ యువకులు కలిపి సుమారు రెండు వేల మంది స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు. జాతర నిర్వహణ కోసం అన్ని శాఖలకు చెందిన దాదాపు 50 వేల మంది అధికారులు, సిబ్బందిని నియమించారు. జాతర ప్రారంభానికి ముందు, నాలుగు రోజుల ప్రధాన జాతర సమయంలో, జాతర అనంతరం నిర్వహణ కోసం విడతల వారీగా సిబ్బందిని కేటాయించారు. కోటిన్నర మందికి పైగా భక్తులు హాజరయ్యే నేపథ్యంలో మెరుగైన మొబైల్ నెట్వర్క్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే 27 శాశ్వత సెల్ టవర్లు ఏర్పాటు చేయగా, అదనంగా 33 వీల్ సెల్ టవర్లు, 450 వీఎచ్?ఎఫ్ సెట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. బిఎసచవతీతీచనచవతీతీచల్, ఎయిర్?టెల్, జియో సంస్థలు సమన్వయంతో భక్తులకు నిరంతర కమ్యూనికేషన్ సేవలు అందించనున్నాయి. ప్రత్యేక కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ

## నమస్తే ఇందూర్ దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.

మేకార్తి దినపత్రిక


సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని విశ్వభారతి హై స్కూల్ కార్యాలయంలో నమస్తే ఇందూర్ దినపత్రిక 2026 సంవత్సరము క్యాలెండర్ను విశ్వభారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాచురి శ్రీనివాస్ వారిచే ఘనంగా ఆవిష్కరించాడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వభారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ స్వీయనియంత్రణ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను పెంచుకోవడానికి పత్రికలు ప్రయత్నించాలన్నారు.సామాజిక సమరసత, సామాన్యుల గొంతుగా నిలవడం, అక్షరాస్యతను పెంచడం,లింగ వివక్షను రూపుమాపడం,శాంతి, సామరస్యం,జాతీయ భద్రత వంటి అంశాల్లో రాజీ పడొద్దని సూచించారు.నమస్తే ఇందూర్ దినపత్రిక భవిష్యత్తులో కూడా నాణ్యమైన వార్తలతో పాఠకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నమస్తే ఇందూర్ జహీరాబాద్ ఇన్చార్జి అనిల్ కుమార్,మీ31 న్యూస్ రిపోర్టర్ అశోక్ , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్

- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా ఏ.చంద్రశేఖర్

- సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక
జహీరాబాద్ పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ మున్సిపాలిటీ మరియు నూతనంగా ఏర్పాటు చేసిన కోహీర్ మునిసిపాల్టీల ఎన్నికల సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సమావేశంలో లిమాజీ మంత్రివర్యులు



డాఎఎచంద్రశేఖర్ ప్రసంగిస్తూ రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అందరూ నాయకులు కార్యకర్తలు సమీక్షిగా పని చేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయలని , అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పార్టీ పరంగా సమన్వయం పాటించి అధిష్టానం మొగ్గు చూపినా వారికే ఈ ఎన్నికల్లో పని చేసి ప్రతి ఒక్కరికీ మన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలను వివరించి జరుగుతున్న అభివృద్ధిని చూపిస్తూ అభ్యర్థుల గెలుపు దిశగా కృషి చేసి జహీరాబాద్ లో మరియు కోహీర్ లో కాంగ్రెస్ జెండా ఎగరేవేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్ ,కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి , పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు , మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ , మాక్సూద్ అహ్మద్ , నరసింహా రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ , మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాసుం ,కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్ , హుగ్గెల్లి రాములు ,కోహీర్ పట్టణ అధ్యక్షులు శంషీర్ , మాజీ ఎంపీపీ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు...

## త్రాగు నీటి లో మురుగు నీరు - త్రాగేది ఎలా...?

మేకార్తి దినపత్రిక
కోహీర్ మున్సిపాలిటీ పట్టణం కేంద్రంలోని సంజీవ్ నగర్ కాలనీ, లాలకుంట(అంతాపురం)కాలనీల్లో మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్ పగిలి నెల రోజులుగా నుంచి నీరు వృథాగా కారుతోంది. పైపులైన్ నీటి ఒత్తిడికి( ప్రెషర్ )కు కొంత విస్తీర గొయ్యి(గుంత) ఏర్పడి మిషన్ భగీరథ నీరు ప్రవహించినప్పుడు ఆ గొయ్యి మొత్తం మురుగు నీటితో నిండి ఆ నీటిని నిలిపివేయడం వలన



గొయ్యి లోని నీరు చుట్టుపక్కల మురుగు నీరు పైపులోకి కలిసిపోతుండటంతో తాగునీరు కలుషితమవుతోంది.ఈ త్రాగు నీటి లో మురుగు నీరు - త్రాగేది ఎలా...? ఈ నీటిని వినియోగిస్తున్న కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన త్రిష దామోదర్ రాజనర్సింహ

మేకార్తి దినపత్రిక


పుల్కల్ మండల్ రాయిపడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ వాళ్ల నాన్న నిన్న చనిపోయిన విషయాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ త్రిషమ్మ గారి దృష్టికి తీసుకుపోంగా తక్షణ సహాయం గా అంత్యక్రియల కోసం 20,000 రూపాయలను నగదు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాణిక్యం, మండల అధ్యక్షులు ఇమ్రాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు, జహీద్, పెద్దరెడ్డిపేట్ గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రభు, రాయపాడు గ్రామ అధ్యక్షుడు హైమద్ మాజీ సర్పంచ్ నర్సింలు,శీను, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మొదటి గ్రామ సభ ఏర్పాటు

మేకార్తి దినపత్రిక


ఝరాసంగం మండల కేంద్రమైన పంచాయతీ ఎన్నికలలో ఝరాసంగం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అధికారులు మొదటి గ్రామ సభను ఏర్పాటు చేశారుఝరాసంగం మండల కేంద్రమైన పరిధిలోని గల గ్రామంలో బి. ఆర్. ఎస్ తరుపున గెలుపొందిన సర్పంచ్ వినోద బాలరాజ్ ఆధ్వర్యంలో అధికారులు మొదట గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్ ను మరియు పంచాయతీ కార్యదర్శి వీరన్న పటేల్ ను సచివాలయ సిబ్బంది పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి గ్రామ సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వీరన్న పటేల్ మాట్లాడుతూ సర్పంచ్,గ్రామ సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్ల సహకారంతో ఝరాసంగం గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అని తెలియజేశారు. గ్రామసభలో పారిశుద్ధ్యం వీధి దీపాలు తాగునీరు ఇతర సమస్యలపై గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో
ఉప సర్పంచ్ గడ్డం మమత అనిల్ పటేల్ వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు,

## లాండ్ పూలింగ్‌కు భూ యజమానుల ముందడుగు

మేకార్తి దినపత్రిక


హనమకొండ జిల్లా పరిధిలో ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధికి భూ యజమానులు ముందుకు వచ్చారు. వివిధ మండలాల నుంచి మొత్తం 130 ఎకరాల భూమిని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) లాండ్ పూలింగ్ విధానంలో అభివృద్ధి చేసేందుకు భూ యజమానులు అంగీకరించారు. ఈ క్రమంలో ఆత్మకూరు మండలానికి చెందిన భూ యజమానులు 21½ ఎకరాల భూమిని అభివృద్ధి కోసం కుడాకు అందజేసి, డెవలప్?మెంట్ అగ్రిమెంట్?ను రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పై భూ యజమానులను అభినందించారు. వారి భాగస్వామ్యంతో త్వరలోనే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుత రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆసక్తి గల భూ యజమానులు సంప్రదిస్తే, వరంగల్--హనమకొండ జిల్లాల్లో అన్ని సౌకర్యాలతో ప్రణాళికాబద్ధమైన మోడల్ లేఔట్లు అభివృద్ధి చేస్తామని కుడా అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలోని ఊనికిచర్ల వద్ద 145 ఎకరాల్లో, పట్టాదారుల భాగస్వామ్యంతో పూర్తి సదుపాయాలతో రహదారులు ఏర్పాటు చేసి యూని సిటీ మోడల్ లేఔట్ అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

## బైక్ పై గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు

మేకార్తి దినపత్రిక


ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు,ాజూా మెదక్ ఎన్?ఫోర్స్?మెంట్ గారి పర్యవేక్షణలో విశ్వసనీయ సమాచారం ఆధారంగా రేగోడు మండలం తాటిపల్లి గ్రామంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ అధికారులు తాటిపల్లి కమాన్ వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించగా, ఇద్దరు వ్యక్తులు ఫ్యాషన్ బైకు పైన గంజాయి రవాణా చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. వారి ఇరువురి వద్ద క్రింది మత్తుపదార్థాలు మరియు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.1. 985 గ్రాముల ఎండు గంజాయి 2. ఒక ఫ్యాషన్ బైకు ద్విచక్ర వాహనం 3. ఒక మొబైల్ ఫోన్ 4. ఇద్దరు వ్యక్తులు వివరాలు 1. ఉక్కమల్ల విట్టల్ రావు లింగంపల్లి గ్రామం రేగోడు మండలం మెదక్ జిల్లా 2. శ్యామ్ రావు రఘునాథరావు తీ/శీ లింగంపల్లి గ్రామం రేగోడు మండలం మెదక్ జిల్లా 5. మొత్తం 1,00,000/- విలువైన వస్తువులను జప్తు తెలిపారు ఈ కేసులో పై ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఇరువురు లింగంపల్లి గ్రామం రేగోడు మండలానికి చెందిన ప్రాంతవాసులు. వీరు తాటిపల్లి కమాన్ దగ్గర వేరే వ్యక్తులకు ఇవ్వడానికి వెళుతుండగా అధికారులు పట్టుకున్నారు. గంజాయి రవాణా మరియు అమ్మటం కొనటం చీఖూా చట్టం 1985 ప్రకారం నేరమని తెలిపి వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించిన దస్తావేజులు మరియు స్వాధీనమైన వస్తువులను ఎక్సైజ్ స్టేషన్ మెదక్ నందు అప్పగిస్తామని తెలిపారు ఈ రైడులో ఈ అధికారులు బి. గాంధీ నాయక్, ఎక్సైజ్ సీఐ బి. యదయ్య, ఎక్సైజ్ ఎసచవతీతీచ వీణ. అలీం, హెడ్ కానిస్టేబుల్ వీ. గోపాల్, కానిస్టేబుల్ా. అనిల్, కానిస్టేబుల్ ఖ.ఉమా, కానిస్టేబుల్ ఐ.వివేక్, కానిస్టేబుల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాజకీయ కక్ష సాధింపులా..?

-ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం.

మేకార్తి దినపత్రిక


సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలను మోసం చేస్తుంటే హామీలను వెంటనే అమలుచేయాలని ప్రశ్నిస్తే మా పార్టీ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు చర్య, కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నిస్తే మాజీ మంత్రి హరీష్ రావు పై సిట్ విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం దారుణం ఇటువంటి పిరికి చర్యలకు బిఆరచవతీతీచస్ పార్టీ ఏమాత్రం భయపడేది లెదు.ఇంకా అవినీతి గురించి ఎక్కువ ప్రశ్నిస్తూనే ఉంటాం, ఎన్నికల ముందు ఇలాంటి చీప్ ట్రిక్కులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే,కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయం తెలిపారు.

## కేఎంకే ఫుడ్ కోర్ట్ ప్రారంభం

మేకార్తి దినపత్రిక


హనుమకొండ నయీంనగర్ పెద్ద మోరి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కేఎంకే ఫుడ్ కోర్ట్?ను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్?, మాజీ ఎమ్మెల్యే, బీఆరచవతీతీచస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం ప్రారంభించారు. గ్రేటర్ వరంగల్ 4వ డివిజన్ బీఆరచవతీతీచస్ అధ్యక్షులు డా. కంజర్ల మనోజ్ కుమార్ ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ కోర్ట్?ను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిర్మించుట కొరకు వినతిపత్రం అందజేసిన పల్లె సర్పంచ్

మేకార్తి దినపత్రిక



ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామ సర్పంచ్ సంజీవ్ పార్దేమ్ బుధవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను కలిసి ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డా పల్లె గ్రామానికి జిపి బిల్డింగ్ స్మశాన వాటిక అంగన్వాడి బిల్డింగ్ ట్రాక్టర్ మంజూరు చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందించరు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

# కోగంటి కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ

మేకార్తి దినపత్రిక



కంచికచర్ల మండలం నక్కలంపేట గ్రామం నందు తెదేపా సీనియర్ నేత కోగంటి కోటేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమమునకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి

మేకార్తి దినపత్రిక



ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి కోరారు బుధవారం మండల పాడు లంకపల్లి గ్రామంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 25వ తేదీన జరిగే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు సమాజంలో వరకట్నం బాల్యవివాహాలు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మహిళల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలన్నారు మద్యం అమ్మకాలపై నియంత్రణ కేరళ తరహాలో సమయపాలన ఉండాలన్నారు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 2500 పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మ్రి రజిని తడికమల్ల సునీత గాయం నాగమణి లావణ్య తదితరులు పాల్గొన్నారు

# 'అరైవ్ అలైవ్'తో రోడ్డు భద్రతపై అవగాహన

మేకార్తి దినపత్రిక



హన్మకొండ జిల్లా భీమారం ఎస్వీఎస్ స్కిల్ స్ట్రోక్ స్కూల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత నియమాలను కచ్చితంగా పాటించడమే కాకుండా తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ వేసుకోవాలని అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, ఇవి భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన యువతే రాష్ట్ర బలమని పేర్కొంటూ, క్రీడా రంగ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మత్తును వదిలి మైదానాలకు చేరి క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూ పీఎస్ జి ఏ వార్షికోత్సవం

మేకార్తి దినపత్రిక

సింగరేణి : కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ నందు మంగళవారంన సాయంత్రం డబ్ల్యూ పీఎస్ఢ జి ఏ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించి, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా జి?ఎం మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డెపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు డబల్యూ?పి?ఎస్ఢజి?ఏ టీమ్



సభ్యులను అభినందించారు. అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించిన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్మెన్, జేవిఆర్ ఓసి. ను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అదేవిధంగా డెపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొన్ని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎసచవతీతీచటు జిఎం జి.వి కోటి రెడ్డి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, ఎం. మురళీ, యూ. అభిలాష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ మెంబర్స్ సి?హెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్. వెంకటేశ్వర్లు, ఏ. మహేశ్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# పచ్చదనం-పరిశుభ్రత దిశగా పాఠశాలల అడుగులు వేయాలి

**కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేత.**

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనందఖని నందు జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 8 పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ అందజేశారు. జిల్లాలోని మొత్తం 1673 పాఠశాలలు స్వచ్ఛత ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ నందు రిజిస్టర్ చేసుకొనగా, దాని నుండి 6 పాఠశాలలు రూరల్ ఏరియా నుండి, 2 పాఠశాలలు అర్బన్ ఏరియాలోను, మొత్తం 8 పాఠశాలలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి మెమొంటో, సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలన్నీ ఇదేవిధంగా పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలోనూ పోటీపడాలని, అన్ని పాఠశాలలు 5 స్టార్ రేటింగ్ ను పొందాలని సూచించారు. జిల్లా విద్యాధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో ఎంపికైన ఈ పాఠశాలలు రాష్ట్ర స్థాయికి నామినేట్ చేయబడ్డాయని, రాష్ట్రస్థాయిలో కూడా అవార్డును సాధించినట్లయితే జాతీయస్థాయికి ఎంపికై లక్ష రూపాయల నగదు బహుమతి కూడా ఆ పాఠశాలకు అందజేస్తారని తెలియజేశారు. ఎస్ హెచ్ వి ఆర్ జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంజనాపురం బూర్గంపాడు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సంజయ్ నగర్, ఇల్లందు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బుడ్డగూడెం, బూర్గంపాడు మండలం భద్రాచలం పబ్లిక్ స్కూల్, బూర్గంపాడు మండలం ,సెంట్రల్ గవర్నమెంట్ ఆటమిక్ ఎనర్జీ స్కూల్, అశ్వాపురం మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొరంపల్లి బూర్గంపాడు మండలశీ , కేజీబీవీ. పాల్వంచ, పాల్వంచ మండలం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,



సత్యనారాయణ పురం ఇల్లందు మండలం. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, కమ్యూనిటీ మోబిలైజేషన్ అధికారి యస్. కె. సైదులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజు శేఖర్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వసంత పంచమికి సామూహిక అక్షరాభ్యాసం

**- ఎలుకుర్తి హవేలీలో రేపు శిశు మందిర్?లో ప్రత్యేక కార్యక్రమం**

మేకార్తి దినపత్రిక



ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా 23వ తేదీ, శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు అర్చకులు భాస్కరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంభానికి శుభకరమైన రోజున చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అక్షరాభ్యాస మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో వంద పడకల అభివృద్ధి పనుల పరిశీలన

**- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**- నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచన**

నమస్తే ఇందూర్ న్యూస్ నందిగామ



నందిగామ పట్టణంలోని గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్ నందు శరవేగంగా కొనసాగుతున్న వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ చైర్మన్ సంబంధిత అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు ఆసుపత్రి అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయడంతో పాటు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు వంద పడకల ఆసుపత్రి రూపుదిద్దుకుంటే నందిగామ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆమె పేర్కొన్నారు ముఖ్యంగా పేద ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారజోరు పెంచిన సిపిఐ

**- రామవరం 6డివిషన్ల విస్తృత సమావేశం**

**- రామవరం డివిజన్లలో మరింత పట్టు సాదించాలి : సాబీర్ పాషా**



మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం : త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం విఠల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణమన్నారు. కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ ఆరు డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిస్పక్షపాతంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పోజేషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివసిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్?లో సమస్యలన్యుల గొంతు వినిపిస్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగా రావు, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయూమ్, సత్యనారాయణ చారి, జలీల్, షాహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అలాంటి సినిమాలు హీరోలతో మాత్రమే చేస్తారు: మాళవిక మోహనన్

గతేడాది విడుదలై సంచలనం సృష్టించిన సినిమాల్లో 'కొత్తలోక: చాప్టర్ 1' ఒకటి. చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ గా నిలిచింది. తాజాగా మాళవిక మోహనన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి సినిమాలను హీరోలతో చేయడానికి మాత్రమే నిర్మాతలు ఆసక్తి ప్రదర్శిస్తారని అన్నారు. "మహిళా ప్రాధాన్యమున్న చిత్రాలకు కలెక్షన్లు రావని చాలా మంది నిర్మాతలు భావిస్తారు. అందుకే హీరోయిన్?లు లీడ్‌రోల్ చేసే వాటిని అధిక బడ్జెట్‌తో తీసేందుకు ముందుకు రారు. మహిళా ప్రాధాన్యత ఉన్న చిత్రాలకు పెట్టుబడి పెట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపరు.. అందుకే అవి తక్కువగా వస్తుంటాయి. వీటికి 'కొత్తలోక' సమాధానం చెప్పింది. యువ నటి ప్రధానపాత్రలో చేసిన ఆ చిత్రం రికార్డులు సృష్టించింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు చేసింది. కల్యాణి ప్రియదర్శన్ ఆ పాత్రకు న్యాయం చేస్తుందని దర్శకనిర్మాతలు నమ్మారు కాబట్టే ఆ చిత్రం అంతటి విజయాన్ని సొంతం చేసుకుంది" అని మాళవిక అన్నారు. గతేడాది ఆగస్టులో విడుదలైన 'కొత్తలోక: చాప్టర్ 1' అత్యధిక కలెక్షన్లు (రూ.300 కోట్లుం) రాబట్టిన మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో డొమినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ సినిమా తెలుగులోనూ ఆదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ 'జియో హాట్‌స్టార్' లో స్ట్రీమింగ్ అవుతోంది.

# రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా 'అందరివాడు' నటి..

2000ల్లో వరుస సినిమాలతో అలరించారు నటి రిమీ సేన్. బాలీవుడ్, టాలీవుడ్‌ల్లో అగ్ర హీరోలతో నటించిన ఆమె ప్రస్తుతం దుబాయ్‌లో రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా వ్యాపారం చేస్తున్నారు. సినిమా అవకాశాలు తగ్గడంతో ఆ వ్యాపారంలోకి వెళ్లి తన కెరీర్‌ను మార్చుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిమీ ఈ మాట చెప్పడంతో ఒక్కసారిగా ఆమె పేరు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. "దుబాయ్ నన్ను ప్రేమతో స్వాగతించింది. ఇక్కడి జనాభాలో 95 శాతం మంది ప్రవాసులే ఉన్నారు. దుబాయ్ ప్రజలు అందరి గురించి ఆలోచిస్తారు. సౌకర్యవంతమైన జీవితాన్ని గడపొచ్చు. భారత్‌తో పోలిస్తే.. దుబాయ్‌లో వ్యాపార అవకాశాలు సులభంగా లభిస్తాయి. ఇక్కడ రియల్ ఎస్టేట్ మార్కెట్ కూడా సజావుగా పనిచేస్తుంది ఎందుకంటే క్రమశిక్షణ ఎక్కువ" అని రిమీ సేన్ తెలిపారు. 1981లో పుట్టిన రిమీసేన్ అసలు పేరు సుభమిత్రసేన్. 1996లో బెంగాలీ చిత్రం 'థాము'తో బాలనటిగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత 2001లో 'ఇదే నా మొదటి ప్రేమలేఖ'తో తెలుగు ప్రేక్షకులను పలకరించారు. 2005లో చిరంజీవి సరసన 'అందరివాడు'లో నటించి ఆకట్టుకున్నారు. 2011లో చివరిసారి ధులియా దర్శకత్వంలో వచ్చిన 'శిగ్మాన్షు'లో నటించారు. 2016లో ఆమె 'బుధియా సింగ్ - బోర్న్ టు రన్' అనే చిత్రానికి నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ చిత్రం 63వ జాతీయ అవార్డులలో ఉత్తమ బాలల చిత్రంగా ఎంపికైంది.



# రికార్డులు కాదు.. ప్రేక్షకుల ప్రేమే శాశ్వతం



"రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ, ప్రేక్షకులు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం" అంటున్నారు కథానాయకుడు చిరంజీవి. తన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం బాక్సాఫీస్ బరిలో భారీ విజయాన్ని అందుకున్న నేపథ్యంలో తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు. "మా చిత్రానికి ప్రేక్షక దేవుళ్ల ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేనెప్పుడూ నమ్మేది ఒకటే. నా జీవితం మీ ప్రేమాభిమానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈరోజు మళ్లీ అదే నిజమని నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది. నా ప్రాణ సమానమైన అభిమానులది, డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకి ప్రాణం పెట్టి పని చేసిన ప్రతి ఒక్కరిదీ. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలిచిన వారందరిది. వెండితెరపై నన్ను చూడగానే ప్రేక్షకులు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే నా శక్తి. ఈ బ్లాక్‌బస్టర్ విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు అనిల్ రావిపూడికి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు చిత్ర బృందం మొత్తానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం" అంటూ చిరు తన లేఖలో రాసుకొచ్చారు. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో 'హై...హై' అంటూ సాగే పాట అభిమానులను అలరించింది. ఈ పాట పాడింది చిరంజీవి మేనకోడలు నైరా అని తెలియచేస్తూ అనిల్ రావిపూడి పోస్ట్ పెట్టారు. నైరా... చిరు సోదరి మాధవి కుమార్తె అని వెల్లడించారు.

# పవన్ కల్యాణ్ అంత ధైర్యంగా ఎవరూ ఉండరు: నిధి అగర్వాల్

తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్?. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. "పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్?గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను" అని నిధి అన్నారు. ఇక కొన్ని రోజులుగా బాలీవుడ్‌లో చర్చనీయాశంగా మారిన నెగెటివ్ పీఆర్ వ్యవస్థ గురించి నిధి ప్రస్తావించారు. "ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయి" అని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.



# టొవినో మాస్ లుక్



మలయాళ నటుడు టొవినో థామస్, కయాదు లోహర్ జంటగా నటిస్తున్న చిత్రం 'పల్లి చట్టంబి'. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాని డీజో జోస్ ఆంటోనీ తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేస్తూ సామాజిక మాధ్యమాలలో అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఏప్రిల్ 9న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకురానుందని పేర్కొంటూ.. మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించింది. ఈ పోస్టర్‌లో టొవినో ఇంతకు ముందెన్నడూ చూడని మాస్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకునేలా ఉన్నాడు. విజయ్ రాఘవన్, సుధీర్, బాబురాజ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. 1950,60ల కాలం నాటి చారిత్రక నేపథ్యంతో ఈ సినిమా రూపొందినట్లు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com